జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | మంగళవారం 13 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 208 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

# రైతు నేస్తం కార్యక్రమం







జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన. రైతు నేస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు కూరగాయల సాగును ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.

# ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం!**

**ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కీలకంగా కమిటీ సభ్యులు**

**లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో ముగ్గు పోసిన గ్రామ ప్రజాప్రతినిధులు**

**పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇస్రోజివాడి గ్రామంలో ముందుకు సాగుతోంది. కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు మార్కౌట్లు వేసి, ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.

**ఇందిరమ్మ కమిటీకి ప్రత్యేక ప్రాధాన్యం**

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఇందిరమ్మ కమిటీ సభ్యుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి చేకూరాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమాల్లో భాగస్వాములై లబ్ధిదారులకు ప్రోత్సాహం అందించారు.

# ఆర్టీఐ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన సీఐ నరహరి

ఆర్టీఐతో ప్రజలకు సమాచార హక్కు..

పారదర్శక పాలనకు బాటలు!

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో

ఆర్టీఐ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న

సీఐ నరహరి, రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం

సమాచార హక్కు చట్టంపై ప్రజలకు

అవగాహన కల్పించడం అభినందనీయం




# ఎల్‌నినో ప్రభావం దృశ్య వీడియో కాన్ఫరెన్స్

రబీలో ఆరుతడి పంటల సాగు కోసం

రైతులకు అవగాహన

వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు

వ్యవసాయ అధికారి సుధా మాధురి

ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** రాష్ట్ర స్థాయి నుండి అధికార ప్రతినిధుల సూచనలు అదేవిధంగా వ్యవసాయ శాఖా నిపుణులు,శాస్త్రవేత్తలు,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రెటరీ సంజయ్ జజు, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు దిశ నిర్దేశం చేశారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగు....!**

సస్యరక్షణ సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతులకు అధిక ఆదాయం పొందాలి. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి. కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు,నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించడం జరిగింది.



# ఎల్‌నినో ప్రభావం దృశ్య వీడియో కాన్ఫరెన్స్

**రబీలో ఆరుతడి పంటల సాగు కోసం**
**రైతులకు అవగాహన**
**వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు**
**వ్యవసాయ అధికారి సుధా మాధురి**
**ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** రాష్ట్ర స్థాయి నుండి అధికార ప్రతినిధుల సూచనలు అదేవిధంగా వ్యవసాయ శాఖా నిపుణులు,శాస్త్రవేత్తలు,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రెటరీ సంజయ్ జజు, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు దిశ నిర్దేశం చేశారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగు....!**
సస్యరక్షణ సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతులకు అధిక ఆదాయం పొందాలి. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి. కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు,నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించడం జరిగింది.

**గత ఏడాదితో పోలిస్తే..!**
జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, సూర్యకాంతి, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు.

**రైతులు తగు సూచనలు పాటించాలి...!**
రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు.సమగ్ర వ్యవసాయం చేయలని సూచించారు.పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని సూచించారు. భూమిలో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పలు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు.

**వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు..!**
పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

**వర్షాభావ పరిస్థితులను..!**
సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచలకురాలు సుధామధురి, మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, అడ్లూరు ఎల్లారెడ్డి పిఏసిఎస్ ఛైర్మెన్ లింగా గౌడ్, డైరెక్టర్లు రవి గౌడ్, మహమ్మద్ రావుఫ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మినుకుల,బబిత, తహసిల్దార్ ఉమలత, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా,పశు వైద్యాధికారి రామ చందర్, ఉప సర్పంచ్ నవీన్, తదితర అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వెల్లుట్లలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 12:(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని సోమవారం వెల్లుట్ల గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి, చొరవతో సబ్ స్టేషన్ మంజూరైన నేపథ్యంలో వెల్లుట్ల, వెల్లుట్లపేట్, వెంకటాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి, హారతులు పట్టి జై కాంగ్రెస్.. జై మదనన్న అంటూ నినాదాలు చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఇది మరో ముందడుగని, ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సుమారు 70 విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు కృషి చేయడం ఎమ్మెల్యే అభివృద్ధి దార్శనికతకు నిదర్శనమని అన్నారు.ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు, వ్యవసాయ రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలోఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా,ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, అక్టోబర్ -12(ప్రజా జ్యోతి )** ఓటర్ల సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై జవాబుదారీతనం కోరుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నాయకులు ఈ నిరసన చేపట్టారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు సంబంధించిన డిమాండ్లను ఈ సందర్భంగా ముందుకు తీసుకువచ్చారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. ప్రతి ఓటరుకు న్యాయం జరగాలి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలి అని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు, ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాసంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ముందడుగు**
**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు**
**ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కమిటీ సభ్యుల భాగస్వామ్యం కీలకం**



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సోమవారం లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గ్రామంలో ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోయడంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

**ఇందిరమ్మ కమిటీ సభ్యుల భాగస్వామ్యం**
గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు సజావుగా సాగేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా గ్రామస్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యుల సహకారం కీలకంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో భక్తి వెల్లువ.. దీక్షలో భవాని స్వాములు!





**అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు.. తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నదానం**

**బీర్కూర్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకు అమ్మవారి మండపాలు సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణల మధ్య దుర్గామాత కొలువుదీరడంతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**దీక్షలో భవాని స్వాములు**
బీర్కూర్ మండల కేంద్రంలోని తోట్ల హనుమాన్ ఆలయ ప్రాంగణంలో దుర్గాభవాని కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భవాని మాలధారణ చేసిన స్వాములు నియమనిష్ఠలతో దీక్షలు చేపట్టి అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆలయంలో నిత్య అన్నదానం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గురుస్వామి కొండలవాడి మాదప్ప తెలిపారు.
బాన్సువాడ, బీర్కూర్, కిష్టాపూర్ తదితర ప్రాంతాల్లోనూ దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. కుంకుమార్చనలు, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

**భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి**
దుర్గామాత మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు లేదా బాధ్యులు తప్పనిసరిగా ఉండి భద్రతను పర్యవేక్షించాలని సూచించారు.

# ప్రజావాణిలో 72 ఫిర్యాదులు



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా, ఆయా ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శాబ్దీపూర్‌లో మృతురాలి కుటుంబానికి గంప గోవర్ధన్ ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములుకు అండగా నిలిచిన మాజీ ప్రభుత్వ విప్**
**కుటుంబానికి ?10 వేల ఆర్థిక సాయం అందజేత**



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ నాయకుడు గంప గోవర్ధన్ ఆర్థిక సహాయం అందించారు. కామారెడ్డి మండలం శాబ్దీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంచర్ల సిద్ధిరాములు మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న గంప గోవర్ధన్, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు.గంప గోవర్ధన్ తరపున బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధిరాములు కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి సానుభూతి తెలిపారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ద్వారా తమ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శాబ్దీపూర్ సర్పంచ్ రేకులపల్లి పద్మ లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ చింతల నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు కిష్ట గౌడ్, హరీష్ రెడ్డి, రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి: ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 12**ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. వీటిలో ఒకటి పోలీస్‌శాఖకు, మరొకటి ఆర్అండ్‌బీ శాఖకు, రెండు రెవెన్యూ శాఖకు, మరో రెండు ఆరోగ్యశాఖకు సంబంధించినవిగా గుర్తించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 12** లింగంపేట మండలంలోని బాయంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆ గ్రామ సర్పంచ్ తో కలిసి ఎస్సై దీపక్ కుమార్ ప్రారంభించారు, ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ పేర్కొన్నారు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ దీపక్ కుమార్ సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధానికి తీర్మానం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 12** లింగంపేట మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మద్యపానం నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసింది, గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో మద్యపానం నిషేధాన్ని పాటించాలని నిర్ణయించారు, గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మిన, కొన్న, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని తెలిపారు, మద్యపానం చేయడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని అందుకే పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నదని సర్పంచ్ దివిటి రమేష్ తెలిపారు, మద్యపాన నిషేధం పట్ల గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు నేస్తం కార్యక్రమం







**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన.

రైతు నేస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు కూరగాయల సాగును ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.

చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 72 రైతు వేదికల్లో నిర్వహించిన సమావేశాల్లో సుమారు 5,000 మంది రైతులు, 200 మంది ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు, నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు.

**ప్రణాళిక బద్ద మరియు సమగ్ర వ్యవసాయంతో అదనపు ఆదాయం పొందుతూ,**

పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని రైతు శ్రీకాంత్ తన అనుభవంతో నిరూపిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. మూడు ఎకరాల భూమిలో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పలు రకాల పంటలను సాగు చేస్తూ, రసాయన ఎరువులు, యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు ఆయన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, నేల సారాన్ని పెంచేందుకు పెసర్లను పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగిస్తున్నారు. వరి పొలంలో పెంపకం ద్వారా యూరియా అవసరాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు పండించేందుకు పందిరి విధానాన్ని అనుసరిస్తూ, అందుబాటులో ఉన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారు. అర ఎకరంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ ద్వారా మొదటి ఏడాది రూ. 1.50 లక్షలు, రెండో ఏడాది రూ. 3 లక్షలు, మూడో ఏడాది నుంచి సుమారు రూ. 5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నట్లు ఈ సందర్భంగా రైతు శ్రీకాంత్ వెల్లడించారు. పంటల వైవిధ్యం, సహజ వనరుల సంరక్షణ, సమగ్ర వ్యవసాయ విధానాలు రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుస్తాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్తో పాటు అంతర పంటల సాగుతో అదనపు లాభాలు పామాయిల్ సాగుతో పాటు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్న గాంధారి మండలం గుడిమెట్ గ్రామ రైతు అనుభవం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో తన 15 ఎకరాల భూమిలో సోయాబీన్, మొక్కజొన్న, వరి పంటలను సాగు చేసిన సదరు రైతు, వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతూ 2023 జూన్లో పామాయిల్ సాగు ప్రారంభించారు. పామాయిల్ తోటలో మొదటి ఏడాది పత్తి, మునగ; రెండో ఏడాది మునగ, కంది పంటలను అంతర పంటలుగా సాగు చేశారు. ప్రస్తుతం మూడో ఏడాది ఉద్యానవన శాఖ ద్వారా పొందిన బంతిపూల మొక్కలతో సాగు చేపట్టారు. పామాయిల్తో పాటు అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నట్లు రైతు తెలిపారు. మొదటి కోతలో మూడు క్వింటాళ్ల వరకు పామాయిల్ దిగుబడి వచ్చిందని, పంట విక్రయించిన మూడు నుంచి నాలుగు రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ కావడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నీటి వసతి తగ్గిన నేపథ్యంలో గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో సాగు చేసిన వరిని ప్రస్తుతం ఇంటి సమీపంలోని ఒక ఎకరానికే పరిమితం చేసినట్లు తెలిపారు. రానున్న యాసంగి సీజన్లో ఆ ఎకరంలో కూడా వరికి బదులుగా మునగ సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీమాయాల లక్ష్మి , కామారెడ్డి ఏఎంసీ చైర్మన్ ధర్మగోని లక్ష్మి, రైతులు , ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అందుబాటులో ఉన్న సహజ వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి, తహసిల్దార్ హిమబిందు, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం!**
**ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కీలకంగా కమిటీ సభ్యులు**
**లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో ముగ్గు పోసిన గ్రామ ప్రజాప్రతినిధులు**
**పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు**





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇస్రోజివాడి గ్రామంలో ముందుకు సాగుతోంది. కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు మార్కౌట్లు వేసి, ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.

**ఇందిరమ్మ కమిటీకి ప్రత్యేక ప్రాధాన్యం**

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఇందిరమ్మ కమిటీ సభ్యుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి చేకూరాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమాల్లో భాగస్వాములై లబ్ధిదారులకు ప్రోత్సాహం అందించారు.

పేద కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైన కల. ఆ కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు నివాస భద్రత కల్పించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

**ముగ్గు పోసిన ముగ్గురు లబ్ధిదారులు**

ఇస్రోజివాడి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు దుబ్బాక సంజన, కంచర్ల స్వప్న, కల్ల లావణ్య ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల్లో మార్కౌట్లు వేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంతో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రారంభ ఏర్పాట్లు చేపట్టారు. సొంత ఇంటి నిర్మాణం దిశగా అడుగులు పడటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

ఇందిరమ్మ కమిటీ సభ్యుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి యమునాబాయి, కనకంటి చిన్న సాయిలు, చెట్టుకూరి అశోక్, దుబ్బాక స్వామి, పాల్వంచ మనవ్వ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో కమిటీ సభ్యుల భాగస్వామ్యం ప్రాధాన్యత సంతరించుకుంది.

**పాల్గొన్న గ్రామ ప్రజాప్రతినిధులు**

గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యులు మల్లి మనవ్వ, అజీజ్, మోహన్ రావు, సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బలమణి, కొప్పుల సావిత్రి, మదనీ, నవీన్, ప్రణీత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు పాల్గొన్నారు.

అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కనకంటి చిన్న సాయిలు, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావాలని, గ్రామంలో సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# పెద్దవాల్గోట్ పోత్నూర్ హర్ గర్ జల్ కార్యక్రమం

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పెద్దవాల్గోట్, పోత్నూర్ గ్రామాల్లో హర్ ఘర్ జల్ జీవన్ మిషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది డిఈ వెంకటేశ్వర గౌడ్ తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రజలు తాగడానికి వాడే వాటర్ లో 200 నుండి 300 వరకు ఖనిజ లవణాలు ఉండే మిషన్ భగీరథ నీరును తాగాలని అలాగే మినరల్ వాటర్ లో అతి తక్కువ ఖనిజా లవణాలు ఉంటాయి కాబట్టి శరీరంలో ఎముకల నొప్పి ఎముకల అరుగుదల వంటి వ్యాధులు వస్తాయని ఆయన తెలిపారు అలాగే ప్రతిరోజు తప్పనిసరిగా ట్యాంక్ లో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సర్పంచ్లకు




తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈ వంశీ, సర్పంచులు పిట్ల వనిత నర్సింగ్, మహిపాల్ యాదవ్, మిషన్ భగీరథ



మండలా ఇంచార్జ్ ఎస్ ఎన్ చారి, మండల సూపర్వైజర్ తలారి హేమంత్, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## శబ్దిపూర్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు





**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం..**
**లబ్ధిదారుల్లో ఆనందం**
**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రేకులపల్లి పద్మ,**
**ఉప సర్పంచ్ చింతల నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను ప్రారంభించడంతో గ్రామంలో సంతోషకర వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది.

**ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు భరోసా**

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఆశాజ్యోతిగా నిలుస్తోంది. సొంత ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు నివాస సదుపాయం కల్పించడంలో ఈ పథకం కీలకంగా మారింది. శబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించడంతో లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులపై ఆశలు పెంచుకున్నారు.

**ఇందిరమ్మ కమిటీ సభ్యుల భాగస్వామ్యం**

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామ ప్రజలు సైతం కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మద్దతుగా నిలిచారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడం ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడంతో పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం కలుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**సొంతింటి కల సాకారం కావాలని ఆకాంక్ష**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇంటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇవ్వాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత వర్గాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంతో శబ్దిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై లబ్ధిదారుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

## ఇస్రోజివాడిలో వైభవంగా గాయత్రీ దేవి అవతారం!



**దుర్గామాత సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**
**మా శక్తి సేన సభ్యుల సందడి.**
**అమ్మవారి ఎదుట దాండియా నృత్యాలతో ఆధ్యాత్మిక శోభ**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో దుర్గామాత మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా మా శక్తి సేన సభ్యుల సందడి!**

దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మా శక్తి సేన సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిభావంతో అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. అనంతరం దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన దాండియా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభ్యులు ఉత్సాహంగా దాండియా నృత్యాలు చేస్తూ ఉత్సవాల్లో సందడి చేశారు. దీంతో మండపం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

**భక్తి.. సంప్రదాయం.. సంస్కృతికి ప్రతీకగా నవరాత్రి వేడుకలు!**

నవరాత్రి ఉత్సవాలు హిందూ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ప్రతిరోజూ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వడంతో గ్రామంలో భక్తి పారవశ్యం వెల్లివిరుస్తోంది. మహిళలు, యువతులు, గ్రామస్తులు ఉత్సవాల్లో పాల్గొంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు దాండియా వంటి సంప్రదాయ నృత్యాలు ఉత్సవాలకు మరింత శోభను తీసుకొస్తున్నాయి. ఇస్రోజివాడిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజలను ఒక్కచోట చేర్చి ఐక్యత, భక్తిభావం, సంప్రదాయాల పరిరక్షణకు వేదికగా నిలుస్తున్నాయి. గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. మా శక్తి సేన సభ్యుల భాగస్వామ్యం, దాండియా నృత్యాలతో నవరాత్రి వేడుకలు మరింత ఉత్సాహభరితంగా సాగాయి.

# ఆర్టీఐ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన సీఐ నరహరి

ఆర్టీఐతో ప్రజలకు సమాచార హక్కు..
పారదర్శక పాలనకు బాటలు!
కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో
ఆర్టీఐ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న
సీఐ నరహరి, రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం
సమాచార హక్కు చట్టంపై ప్రజలకు
అవగాహన కల్పించడం అభినందనీయం





**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, ప్రభుత్వ నిర్ణయాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కును కల్పించిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నరహరి, రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం కలిసి కేక్ కట్ చేసి ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం, చట్టంపై అవగాహన కల్పించడం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

**రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీంకు సీఐ నరహరి సన్మానం**

సమాచార హక్కు చట్టం-2005 అమలు, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్న సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీంను సీఐ నరహరి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు సలీంను ప్రత్యేకంగా ప్రశంసించారు. అదేవిధంగా రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం కూడా సీఐ నరహరిని శాలువాతో సత్కరించారు. పోలీస్ శాఖలో సమాచార హక్కు చట్టం అమలుకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు సానుకూలంగా స్పందిస్తున్న పోలీస్ అధికారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ మధ్య ప్రజలకు ఉపయోగపడే అంశాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

**పోలీస్ స్టేషన్‌లో ఆర్టీఐ అమలుకు ప్రాధాన్యత**

ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్టపరమైన నిబంధనలు, నిర్ణీత గడువులకు అనుగుణంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని కోరవచ్చని, చట్టం నిర్దేశించిన విధానాలను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డును అందుబాటులో ఉంచామని, అందులో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, అప్పీలేట్ అధికారి వివరాలు ఉంటాయని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరదలచిన ప్రజలు సంబంధిత అధికారుల వివరాలను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్ట పరిధిలో అందించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని, పారదర్శకతకు ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, తమ హక్కులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు.

**ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం**

సమాచార హక్కు చట్టం ప్రజలకు అందుబాటులో ఉన్న ముఖ్యమైన హక్కుల్లో ఒకటని, ఈ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల నుంచి నిబంధనల ప్రకారం సమాచారం పొందే అవకాశం ఉంటుందని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీఐ చట్టంపై అవగాహన పెరిగినప్పుడే ప్రజలు తమ హక్కులను సక్రమంగా వినియోగించుకోగలరని, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

**పలువురు ప్రముఖుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివ పూజ లింబయ్య, జోనల్ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, మీడియా సలహాదారు సయ్యద్ జావిద్, తెలంగాణ క్రైమ్ రిపోర్టర్ పెరియర్ రామస్వామి, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల ప్రతినిధులు రవి, భాస్కర్‌తో పాటు పోలీస్ సిబ్బంది, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీఐ 21వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను మరోసారి గుర్తుచేసింది. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పిస్తూ, సమాచార హక్కు వినియోగంపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా కమిటీ ముందుకు సాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ఇస్రోజివాడిలో దుర్గామాత మండపాలకు చీరల పంపిణీ



ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పంపించిన చీరల అందజేత
బీజేపీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం.. ఉత్సవాలకు మరింత శోభ

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి మండపాలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పంపించిన చీరలను గ్రామంలోని దుర్గామాత మండపాలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచింది.

**అమ్మవారి మండపాలకు చీరల అందజేత**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో పూజిస్తూ భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఇస్రోజివాడి గ్రామంలో దుర్గామాత మండపాలకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పంపించిన చీరలను అందజేశారు. అమ్మవారి మండపాల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం ఉత్సవాలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

**ఉత్సవాల్లో భాగస్వాములైన బీజేపీ నాయకులు**

గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులకు చీరలను అందజేయడంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. పండుగల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని నాయకులు పేర్కొన్నారు.

దుర్గామాత ఆశీస్సులతో ఇస్రోజివాడి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు గ్రామంలో ప్రశాంతంగా, భక్తిప్రపత్తులతో కొనసాగాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే పంపించిన చీరలను అమ్మవారి మండపాలకు అందజేయడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

**పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

ఈ కార్యక్రమంలో ఇస్రోజివాడి గ్రామ బీజేపీ అధ్యక్షుడు పర్స మహిపాల్, బూత్ అధ్యక్షుడు ప్రశాంత్, యువమోర్చా అధ్యక్షుడు చిన్న మహిపాల్‌తో పాటు చి. రవి, పోచయ్య, శేఖర్, రాజలింగం, గాండ్ల రాజు, లోకోటి రవి, కొకట్ల ప్రశాంత్, చెట్కూరి సిద్ధిరాములు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారూ

# పూల పండుగతో పల్లెల్లో వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి

గునుగు, తంగేడు పూలతో అందంగా బతుకమ్మల పేర్పు
ఆటపాటలతో సందడి చేసిన మహిళలు, యువతులు, చిన్నారులు
ప్రకృతిని ఆరాధిస్తూ..
సంప్రదాయాలను చాటుతూ.. ఐకమత్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)**పూలనే దేవతలుగా కొలుస్తూ.. ప్రకృతినే పూజిస్తూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ పల్లెపల్లెలో సంస్కృతి, సంప్రదాయాల పరిమళాలను వెదజల్లుతోంది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల గొంతుల నుంచి వినిపించే జానపద గీతాలు, చప్పట్లతో సాగే ఆటపాటలు తెలంగాణ పల్లె సంస్కృతికి అద్దం పడుతున్నాయి. ఈ క్రమంలో కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో సోమవారం బతుకమ్మ పండుగ వేడుకలను మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

**పూలతో పేర్చిన బతుకమ్మ.. ప్రకృతికి ప్రతిరూపం!**

తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉంది. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతోంది. గర్గుల్ గ్రామంలోనూ బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మలను సిద్ధం చేశారు. ముఖ్యంగా గునుగు, తంగేడు తదితర పూలతో రంగురంగులుగా బతుకమ్మలను అలంకరించారు. పూల పరిమళాలు, రంగుల అందాలతో బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ఈ పండుగలోని విశిష్టత. ఖరీదైన అలంకరణలకు తావులేకుండా ప్రకృతి ప్రసాదించిన పూలనే అందంగా పేర్చి దేవతగా కొలవడం తెలంగాణ సంప్రదాయంలోని గొప్పదనాన్ని తెలియజేస్తుంది. ప్రతి పువ్వులోనూ ప్రకృతి అందాన్ని, ప్రతి బతుకమ్మలోనూ ఆడపడుచుల ఆత్మీయతను చూసే ఈ పండుగ పల్లె జీవనానికి ప్రత్యేకమైన శోభను తీసుకొస్తుంది.

**ఆటపాటలతో మార్మోగిన పల్లె.. మహిళల సందడితో పండుగ కళ!**

గర్గుల్ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. తెలంగాణ జానపద గీతాల మాధుర్యం, మహిళల ఆటపాటలు, పూల బతుకమ్మల అందాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రోజువారీ పనులతో తీరికలేకుండా గడిపే మహిళలు బతుకమ్మ పండుగ సందర్భంగా ఒకచోట చేరి తమ ఆనందాలను పంచుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. పెద్దలు పాటలు పాడుతుంటే యువతులు, చిన్నారులు వారితో కలిసి అడుగులు వేస్తూ సందడి చేశారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

**తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ!**

బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. మహిళల ఐకమత్యానికి, ఆత్మీయతకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక. కులమతాలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మను పేర్చి పూజించడం ఈ పండుగలోని ప్రత్యేకత. ఒకరి ఆనందాన్ని మరొకరు పంచుకుంటూ, సంప్రదాయ పాటలతో తమ సంస్కృతిని గుర్తుచేసుకుంటూ జరుపుకునే బతుకమ్మ పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుంది. బతుకమ్మ పాటల్లో తెలంగాణ పల్లె జీవనం, కుటుంబ బంధాలు, ప్రకృతి అందాలు, మహిళల భావోద్వేగాలు ప్రతిబింబిస్తాయి. పెద్దలు పాడే పాటలను చిన్నారులు నేర్చుకోవడం ద్వారా జానపద సంపద ఒక తరం నుంచి మరో తరానికి అందుతుంది. ఈ విధంగా బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, స్థానిక సంప్రదాయాలకు జీవం పోస్తోంది.

**భావితరాలకు సంప్రదాయాల వారసత్వం**

మారుతున్న కాలంతో పాటు జీవనశైలిలో ఎన్నో మార్పులు వస్తున్నప్పటికీ, బతుకమ్మ పండుగకు ఉన్న ఆదరణ మాత్రం తెలంగాణ ప్రజల్లో కొనసాగుతోంది. పల్లెల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి ఆడిపాడటం తెలంగాణ సంస్కృతి పట్ల వారికున్న అభిమానాన్ని తెలియజేస్తోంది. గర్గుల్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు, యువతులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే స్ఫూర్తి కనిపించింది. ప్రకృతిని గౌరవించడం, పూలను పూజించడం, సమాజంలోని వారందరితో కలిసి ఆనందాన్ని పంచుకోవడం వంటి సందేశాలను బతుకమ్మ పండుగ అందిస్తోంది. పూల అందాలతో పాటు మనసుల మధ్య అనుబంధాలను వికసింపజేసే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి గర్వకారణంగా నిలుస్తోంది.

**పల్లెపల్లెలో బతుకమ్మ శోభ.. తెలంగాణ సంస్కృతికి కొత్త ఉత్సాహం!**

గర్గుల్ గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, యువతులు, చిన్నారులు కలిసి నిర్వహించిన వేడుకలు గ్రామంలో పండుగ శోభను నింపాయి. గునుగు, తంగేడు తదితర పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ గ్రామస్తులు ఉత్సాహంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. పూలను పేర్చి బతుకమ్మను కొలవడం ఒక సంప్రదాయం అయితే.. ఆ పండుగ ద్వారా మన సంస్కృతిని, మన అనుబంధాలను, మన తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. గర్గుల్ గ్రామంలో వెల్లివిరిసిన బతుకమ్మ సంబరాలు ఈ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి.

# రైతు నేస్తం కార్యక్రమం





ఎల్‌నినో ప్రభావం దృశ్య వీడియో కాన్ఫరెన్స్
రబీలో ఆరుతడి పంటల సాగు కోసం రైతులకు అవగాహన
వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు
వ్యవసాయ అధికారి ప్రజాపతి

**సదాశివనగర్ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** రబి సాగుపై రాష్ట్ర స్థాయి నుండి అధికార ప్రతినిధుల సూచనలు వ్యవసాయ శాఖా నిపుణులు,శాస్త్రవేత్తలు,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రెటరీ సంజయ్ జజు, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు దిశ నిర్దేశం సూచించారని వ్యవసాయ అధికారి ప్రజాపతి తెలిపారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో మేలు....**

సస్యరక్షణ సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతులకు అధిక ఆదాయం పొందాలి.
నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి.
ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ఖర్చులను తగ్గించడం తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు.
జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటునతగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, సూర్యకాంతి, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు.

**రైతన్నలు తగు సూచనలు పాటించాలి...!**

రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవలిసమగ్ర వ్యవసాయం చేయలని సూచించారు. పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని సూచించారు.

**వర్షపు నీటిని నిల్వ రైతన్నలకు ఎంతో మేలు.....**

పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి. ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా మహిళల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికలు 18న

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 12** ముప్కాల్ మండలం కేంద్రం లో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 73వ సీనియర్ ఉమెన్స్ కబడ్డీ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే నిజామాబాద్ జిల్లా మహిళల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికలు ఈ నెల 18వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. లింగయ్య, కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడాకారిణులు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు 9440355999, 9989814410 నంబర్లను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.





# ఎల్‌నినో ప్రభావం దృశ్య వీడియో కాన్ఫరెన్స్

రబీలో ఆరుతడి పంటల సాగు కోసం
రైతులకు అవగాహన
వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు
ఏఈఓ దేవేంద్ర

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** రాష్ట్ర స్థాయి నుండి అధికార ప్రతినిధుల సూచనలు అదేవిధంగా వ్యవసాయ శాఖా నిపుణులు,శాస్త్రవేత్తలు,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రెటరీ సంజయ్ జజు, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు దిశ నిర్దేశం చేశారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగు....!**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి రైతు వేదికలో సస్యరక్షణ సమగ్ర వ్యవసాయ విధానాలతో రైతులకు అధిక ఆదాయం పొందాలి. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి.

కామారెడ్డి జిల్లాలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, సమగ్ర వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని పంటల సాగు,నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలపై చర్చించడం జరిగింది.

**గత ఏడాదితో పోలిస్తే..!**

జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, సూర్యకాంతి, జొన్న, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు చేయాలని తెలిపారు.

**రైతులు తగు సూచనలు పాటించాలి...!**

రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు.సమగ్ర వ్యవసాయం చేయలని సూచించారు.

పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణతో రైతులు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని సూచించారు. భూమిలో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పలు రకాల పంటలను సాగు చేయాలని సూచించారు.

**వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు..!**

పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల



ఎంపికలో తగిన మార్పులు చేసుకోవాలని, పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

**వర్షాభావ పరిస్థితులను..!**

సమర్థంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచలకురాలు సుధామధురి, మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ దేవేంద్ర సర్పంచ్ మల్లేష్ వివిధ గ్రామాల అధికారులు డైరెక్టర్లు గ్రామ సర్పంచ్ లు గ్రామ ప్రజలు జి పి ఓ లు తదితర అధికారులు రైతులు పాల్గొన్నారు.

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** సర్ ను వెంటనే రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాసిస్టు నరేంద్ర మోడీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ద్వారా దేశంలో 13 కోట్ల మంది ఓటు హక్కును కోల్పోయారనీ, తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల మందికి వివిధ కారణాలతో తమ ఓటు హక్కును నిరూపించుకోవడం కోసం నోటీసులు ఇచ్చారన్నారు. ఎస్ఐఆర్ ను చేయడంలో అనేక అక్రమాలు జరిగాయని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పూర్తిగా బిజెపి పార్టీకి అనుకూలంగా మారి అనేక ఉల్లంఘనలకు, అక్రమాలకు పాల్పడ్డారని ఇటీవలే ఇండియన్ ఎక్స్ ప్రెస్ సీనియర్ జర్నలిస్ట్ రితిక చోప్రా ఆధారాలతో సహా బయట పెట్టిందన్నారు. కోట్లాది ఓట్లను తొలగించడానికి చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ గత పది నెలలు 14 సార్లు తీసుకున్న నిర్ణయాలను తన తోటి ఎలక్షన్ కమిషనర్ లు సుక్ బీర్ సింగ్ సందు, వివేక్ జోషి లు వ్యతిరేకించిన కూడా పెడచెవిన పెట్టి ఏకపక్షంగా తొలగించారన్నారు.. ఎస్ఐఆర్ ప్రక్రియ అంత బిజెపి కి అనుకూలంగా మార్చారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి రాజ్యాంగబద్ధ సంస్థలను వారి వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందనీ, అందులో భాగంగానే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపిక ప్రక్రియను కూడా మార్చిందని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను ఇదివరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రధానమంత్రి, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎంపిక చేసేదని, నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిను ఎంపిక ప్రక్రియ నుండి తీసేసి ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని ఎంపిక చేసే స్థానంలో పెట్టిందన్నారు. అలా మార్పు చేసిన తర్వాత మొదటిసారి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా ఎన్నికైన జ్ఞానేష్ కుమార్ పూర్తిగా బిజెపి ఏజెంట్ గా మారి ఈ దేశంలో ఉన్న మైనార్టీ ముస్లిం, క్రిస్టియన్, ఆదివాసి ఓట్లను తొలగించారని ఆరోపించారు. అందులో భాగంగానే దేశంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం భారత పౌరుడై ఉండి 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించిందని, కానీ భవిష్యత్తులో ఎస్ఐఆర్ ద్వారా దేశంలో ఓటు హక్కు ఉన్న పౌరులు లేని పౌరులు అని విభజన వస్తుందన్నారు. ఇది దేశాన్ని నిట్ట నిలువునా చీల్చడమే అవుతుందని, ప్రజలను చీల్చే దేశద్రోహ చర్యలకు బిజెపి ప్రభుత్వం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పాల్పడుతున్నారన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని,13 కోట్ల మంది ఓటు హక్కును పునరుద్ధరించాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపీగా ప్రక్రియలో కేంద్రమంత్రిని కాకుండా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నే కొనసాగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. జంతర్ మంతర్ వద్ద ఆంక్షలను ఎత్తివేయాలని విద్యార్థులపై మోపిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్,భవాని, శ్రీకర్, దత్తు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 89 ఫిర్యాదులు

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జీజీహెచ్ లో 750 బెడ్ లకు బడ్జెట్ పెంచి కార్మికులపై పనిభారం తగ్గించాలి




జిజిహెచ్ ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం, వైద్యశాఖ నిర్ణయించిన ప్రకారం వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 750 పడకలకు బడ్జెట్ ను పెంచి, సిబ్బంది పై పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ లు డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజు అవుట్ పేషెంట్ 2500, ఐ పి 200 పైగా పెరగడం, ఎం సి హెచ్ బిల్డింగ్ లో పని వల్ల సిబ్బందిపై కార్మికులపై పని ఒత్తిడి పెరిగి, అనారోగ్యానికి గురి కావడం పట్ల జిజిహెచ్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి సూపరిండెంట్ డాక్టర్.రాములు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓ మయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ మాట్లాడుతూ ...కార్మికుల వేతనాల టెండర్ కాలపరిమితి ముగిసి సంవత్సరం పూర్తి అయినందున ప్రభుత్వం హామీ ఇచ్చిన కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ-పండగ-ఆర్జిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి డి.భాగ్యలక్ష్మి, నాయకులు స్వరూప, భారతి,కవిత,సాయి, సునీత, సఫియా శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు

## రబీ సీజన్ లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజావాణిలో కలెక్టర్ ఏఐకేఎంఐ నాయకుల వినతి

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** రబీ సీజన్ లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఐ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా ఎల్.ని. నో ప్రభావం వల్ల రైతులు వేసుకున్న పంటలు కొన్ని ప్రాంతాలలో ఎండిపోయినవని, మన జిల్లాలో అంత తీవ్రంగా లేకపోయినా చేతికి వస్తున్న పంటను కాపాడేందుకు నీళ్లందకా కరెంటు కోతల వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పగటిపూటనే 12 గంటల కరెంటును సప్లయ్ చేయాలని,అవసరమైతే గుత్ప, ఆలీసాగర్, లిఫ్టుల ద్వారా నీటిన విడుదల చేయాలని, రైతులకు ముందుగా అధికారులు చెప్పిన విధంగా రబి లో ఆరుతడు పంటలకు వెళ్లాలని అన్నారని ఇప్పుడేమో ప్రభుత్వం వద్దంటుంది అని అన్నారు. కనీసం బోర్ల వద్ద, చెరువుల వద్ద, కొద్దిమేర కైనా ఆరుతడి పంటలకు అనుమతిని ఇవ్వాలని, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, పెసర, మినుములు, తదితర పంటలకు విత్తనాలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా మిగిలిన రైతులకు 80 శాతం సబ్సిడీతో అందించాలని కోరారు. చెరుకు పంట కూడా ఆరుతడి పంట అయినందున ఎన్సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి రైతులకు చెరుకు పంట వైపు మళ్ళించాలన్నారు. యంత్ర లక్ష్మిలో 80% సబ్సిడీలు యంత్రాలను రైతులకు అందించి వారిని సాగు వైపు ప్రోత్సహించాలని, పాత రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, అందించాలన్నారు. పశుగ్రాసము కొరతను నివారించేందుకుగాను గడ్డి విత్తనాలను 80% సబ్సిడీతో రైతుకు అందించి పాడి పశువులను కాపాడాలని పశువులను, గొర్రె మేకలను కాపాడాలన్నారు. మధ్యలో ఆగిపోయిన మంచి 21వ ప్యాకేజీ పనులను తగిన నిధులు కేటాయించి సత్వరమే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని, ఈ ప్యాకేజీ కింద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని 7 మండలాలు 77 గ్రామాలలో తాండలకు కలిపి 84 వేల ఎకరాలకు పంట సాగుకు నీరు అందించవచ్చన్నారు. ఇప్పటికైనా ఎండిన పంటలు ఉంటే ఆ రైతు పంటను పరిశీలించి నష్టపరిహారం ఎకరానికి 35 వేల రూపాయలు అందించాలని, ఇప్పటికే రైతు చేతికి వచ్చిన ధాన్యం వడ్లను నిలువ చేసుకొనేందుకుగాను గోదాములను కేటాయించి అట్టి దాన్యంపై 80% రుణం అందించాలని మా అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, కె. గోపాల్, అగ్గు చిన్నయ్య, రాపాని గంగాధర్, బి.సాయిలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రోజివాడిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు



పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం
ముగ్గు పోసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు
ముగ్గు పోసిన లబ్ధిదారులు దుబ్బాక సౌజన్య, కంచర్ల స్వప్న, కల్ల లావణ్య

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులు దుబ్బాక సౌజన్య, కంచర్ల స్వప్న, కల్ల లావణ్యలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మార్కౌట్లు వేసి, ముగ్గు పోశారు. దీంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది.

**పేదల సొంతింటి కలకు తొలి అడుగు**

ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక చిరకాల స్వప్నం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సొంతింటిని నిర్మించుకోలేక ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం వారికి ఆశాకిరణంగా నిలుస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇస్రోజివాడి గ్రామంలో ముగ్గురు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మార్కౌట్లు వేసి ముగ్గు పోయడం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఈ ప్రారంభ కార్యక్రమంతో లబ్ధిదారులు తమ సొంతింటి నిర్మాణంపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్నో ఏళ్ళుగా సొంత ఇల్లు నిర్మించుకోవాలని కలలు కంటున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, కమిటీ సభ్యులు సాయిలు, యమున, అశోక్, డీకే స్వామి, మహిపాల్‌తో పాటు పాలకవర్గ సభ్యుడు సంతోష్, ప్రణీత్ గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో మార్కౌట్లు వేసి ముగ్గు పోసే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

**అర్హులైన పేదలకు ఇళ్ల పథకం అందాలి**

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు ఎంతో అవసరం. ఆర్థిక స్థోమత లేక ఇళ్లను నిర్మించుకోలేని కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించడంతో పాటు వారికి భద్రతతో కూడిన జీవనం అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇస్రోజివాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన కార్యక్రమం నిర్వహించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో ఉన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.ం

## పేదింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన సర్పంచ్ మాలవత్ సుగుణ

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోనిజగదాంబ తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని రూప్లా తాండాలో, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మాలవత్ కళావతి ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ భూమి పూజ నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ మాట్లాడుతూ, "పేదలకు సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది" అని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫాష , కాంగ్రెస్ నాయకులు కిషన్, మోహన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేసరి యాడ్ సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే






**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** : నిజామాబాద్ నగరంలోని కేసీఆర్ కాలనీలో కేసరి యాడ్ సంస్థను ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త సోమవారం ప్రారంభించారు. నిజామాబాద్ నగరం వ్యాపార రంగం లో దూసుకుపోతుందని, పట్టణలకే పరిమితమైన వ్యాపార ప్రకటనలు సరికొత్త ఆలోచనతో ప్రజల ముందుకు తీసుకెళ్లడానికి కేసరి యాడ్ సంస్థను నెలకొల్పారని వారన్నారు. మహా నగరాలకు పరిమితమైన ఇలాంటి సంస్థలు జిల్లాలో నెలకొల్పడం సంతోషకరమన్నారు. వ్యాపారంగం లో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కార్పొరేటర్ ,బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు బొబ్బిలి వేణు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ నినో నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

అనుభవాలు పంచుకున్న ఆదర్శ రైతు





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఎల్ నినో నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ పంటల ప్రణాళిక, పంటల మార్పిడి , అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులను సమన్వయపర్చి క్షేత్రస్థాయిలో రైతులు పంటల వైవిధ్యీకరణ అవలంభించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఇతర వ్యవసాయ, ఉద్యానవన, వాతావరణ, విద్యుత్, భూగర్భజలాలు తదితర శాఖల అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ పంట దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. వ్యవసాయ ఉద్యానవన, విద్యుత్, నీటి పారుదల తదితర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నవీన్ అనే ఆదర్శ రైతు తన అనుభవాలను పంచుకున్నారు. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ లో తాను వరికి బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసు పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు ఆర్జించడం జరిగిందన్నారు. కాగా, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా యంత్రాంగం ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

# ఢిల్లీలో ఇండియా కూటమి మహా నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి




సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో సాగిన నిరసన ర్యాలీ

తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి నిరసనలో పాల్గొన్న భూపతి రెడ్డి

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో సాగిన ఈ నిరసన ర్యాలీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారితో కలిసి ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ర్యాలీలో పాల్గొని, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా నిరసన**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కల్పించడం, ఓటర్ల హక్కులను పరిరక్షించడం అత్యంత కీలకమని నిరసనకారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి తమ నిరసనను తెలియజేశారు.

**ఢిల్లీ వేదికగా ప్రజాస్వామ్య పరిరక్షణకు గళం**

ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో తెలంగాణ నుంచి పాల్గొన్న ప్రజాప్రతినిధులతో కలిసి భూపతి రెడ్డి సీఈసీ రాజీనామా డిమాండ్‌ను బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజాస్వామ్యం రక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే ఆర్టిఐ



పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడు వర్రె వెంకటేశ్వర్లు

**ధర్పల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12** (బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్) ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడం కోసమే సమాచార హక్కు చట్టం రూపొందించినట్లు పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడు వర్రె వెంకటేశ్వర్లు తెలిపారు ఆర్టిఐ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తిచూపటం కోసం సామాన్యుడు సైతం ప్రశ్నించే విధంగా సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు సహ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో సమాచార హక్కు వికాస సమితి చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యర్ర మాద కృష్ణారెడ్డిని ఆయన అభినందించారు విశిష్ట అతిథి ఆర్టిఐ రాష్ట్ర కమిషన్ దేశాల భూపాల్ మాట్లాడుతు సమాచార హక్కు వికాస సమితి సంస్థ నిస్వార్థంగా పనిచేస్తుందని తెలిపారు సంస్థ వాలంటరీ వ్యవస్థను మరింత విస్తరించాలని సూచించారు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు యర్ర మాధ కృష్ణరెడ్డి మాట్లాడుతు సమస్యల పరిష్కారానికి ఆర్టిఐ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి పౌరుడు దీన్ని ఉపయోగించుకున్నప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు ఇందుకోసం స్వచ్ఛందంగా పనిచేసే యువత ముందుకు రావాలని కోరారు అవినీతి రహిత సమాజం కోసమే తమ సంస్థ పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చే యువతకు తమ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు కార్యక్రమం అనంతరం ఆర్టిఐ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ను వేదికపై ఆవిష్కరించారు వివిధ జిల్లాల నుండి వచ్చిన సభ్యులకు నియామక పత్రాలు ఐడి కార్డులు అందజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు కాంచం సత్యనారాయణ గుప్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడుమూరి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఇందల్వాయిలో స్వామివారి భక్తులకు అన్నదానం



**ఇందల్వాయి అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత స్వాములకు శ్రీ సాయిబాబా ఆలయ సన్నిధిలో అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, సుమారు 120 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దిగ్విజయంగా పూర్తి చేశారు, కార్యక్రమానికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు సర్పంచ్ లోకని గంగమణి గంగారం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నవీన్ గౌడ్, ఇందల్వాయి సింగిల్విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారుతి నాయక్, తదితరులు నాయకత్వం వహించగా సోమవారం దుర్గామాత స్వామి వారి భక్తులకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన దుర్గామాత భక్తులు గ్రామ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు

# సిరికొండ లో ప్రజావాణి కి మూడు ఫిర్యాదులు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి మూడు ఫిర్యాదులు రావడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు ఫిర్యాదుల్లో హౌసింగ్ చెందిన ఒక ఫిర్యాదు అందిందని రెవెన్యూ శాఖకు చెందిన ఒక ఫిర్యాదు పోలీస్ శాఖకు చెందిన ఒక ఫిర్యాదు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పరిష్కారాల నిమిత్తం పంపించడం జరిగిందని నోడల్ అధికారి,ఎంపీడీవో రఫీ హమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్రావు, ఎంపీఓ తారాచంద్, హౌసింగ్ ఏఈ అనూష, ఏవో నరయ్య, ఏపీఎం సువర్ణ వివిధ శాఖలకు చెందిన అధికారులు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి సెపక్ తక్రా టోర్నీలో జిల్లా మహిళల జట్టు రెండవ స్థానం





పురుషుల జట్టు మూడవ స్థానం.

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఖమ్మం జిల్లా వైరా లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా 12 వ సీనియర్ మహిళలు, పురుషుల టోర్నమెంటులో జిల్లా మహిళల జట్టు ల స్థానంలో నిలిచింది. పురుషుల జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. అక్టోబర్10 నుండి 12 తేదీ వరకు జరిగిన టోర్నమెంట్లో మహిళల విభాగంలో కరీంనగర్, రంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్నగర్ జట్లతో వరుస విజయాలు సాధించే సెమీఫైనల్ చేరుకుంది. సెమీ ఫైనల్ లో వరంగల్ చేరుకుంది. ఫైనల్లో రంగారెడ్డి తో జరిగిన మ్యాచ్లో చివరి వరకు పోరాడి రెండు పాయింట్లతో ఓడిపోయి రెండవ స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో రిక్కిరెడ్డి లక్కిరెడ్డి అద్భుత ప్రదర్శించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. పురుషుల విభాగంలో కరీంనగర్ మెదక్ పై విజయం సాధించి సెమీఫైనల్ చేరుకుంది సెమీఫైనల్ లో రంగారెడ్డి తో ఊడిపోయి మూడవ స్థానం లో నిలిచింది. పురుషుల విభాగంలో పవన్ కళ్యాణ్, సాత్విక్, రుత్విక్ అనిష్ ఆటలో రాణించి మూడో స్థానం కైవసం చేసుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సెపక్ తక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి, మధు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు, లిటిల్ పవర్ స్కూల్ కోఆర్డినేటర్ డాక్టర్ భూమేశ్వరరావు, సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్నాథ్ స్వామి, అంతర్జాతీయ క్రీడాకారులు శశిధర్ రెడ్డి, నాగార్జున, రామకృష్ణారెడ్డి, సదానందం, కుమార్,భాస్కర్, జూనియర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్లకు ఘనంగా సన్మానం



నూతన చైర్మన్ లకు ఘనంగా సన్మానం

ఎంపీడీవో సంతోష్ కుమార్

**సదాశివనగర్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ నూతన సొసైటీ చైర్మన్లను సన్మానించినట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ గ్రామంలో హోన్నజీపేట్ సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు సెంటర్ ప్రారంభం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో హోన్నజిపేట్ సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం సంద్ర లతా శంకర్ ప్రారంభించారు వరి కొనుగోలు సెంటర్లో గ్రేడ్ వన్ రకం 2460 రూపాయలు గ్రేడ్ 2 రకం 2420 ప్రభుత్వం నిర్ణయించిందని సొసైటీ చైర్మన్ వెంకన్న గారి జనార్దన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రా ములు, సొసైటీ డైరెక్టర్లు సుభాష్ గంగా నరేందర్, సీఈఓ గంగ నరసయ్య, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి వార్డ్ మెంబర్లు అఖిల్, హేమంత్ గ్రామస్తులు పాల్గొన్నారు

# కాకినాడ జీజీహెచ్లో వైద్యుల నిర్లక్ష్యం

**ప్రసవం చేసారు..కడుపులో క్యానులా, దూది వుంచేసారు**

**కాకినాడ:** కాకినాడ జీజీహెచ్ లో వైద్యుల నిర్లక్ష్యం ఒక బాలిత ప్రాణాలపైకి తెచ్చింది. బాలింత కడుపులో మెటల్ పరికరం, దూది ఉంచి కుట్లు వేసిన వైనం కలకలం రేపింది. గాడిమొగకు చెందిన అరదాడి లలిత, రెండవ కాన్పు కోసం గత నెల 23న జీజీహెచ్ గైనకాలజీ వార్డులో చేరింది. 26న లలితకు సహజ ప్రసవం జరిగింది. ప్రసవ సమయంలో వ్యర్థాలు బయటకు పోయేందుకు గర్భశయ ముఖ ద్వారం వద్ద ఎస్.ఆర్ కాన్యులా అనే స్టీల్ పరికరం, దూది అమర్చారు. ప్రసవం అనంతరం స్టీల్ పరికరం, దూది అలానే ఉంచి వైద్యులు గర్భశయ ముఖ ద్వారానికి కుట్లు వేసి ఆపరేషన్ చేసారు.

# రేవంత్ పాలమూరు బిడ్డ కాదు..పాలమూరు ద్రోహి

**హైదరాబాద్ :** రైతులు ఇబ్బందులు పడుతుంటే రేవంత్ రెడ్డి, మంత్రులు గోవా, ఢిల్లీ అని ట్రిప్పులు వేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎల్ నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని, రైతు వేదికల వద్దకు రావాలని ఎమ్మెల్యేలకు, రైతులకు అధికారులు సర్క్యులర్ ఇచ్చారు. ఉదయం 9:52 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ క్యాన్సిల్ అని మెసేజ్ పెట్టారు. మళ్లీ 11:15 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ఉంది రండి అని చెప్పి, మళ్లీ కాసేపటికి 1:00 గంటలకు సీఎం రాడు, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి వస్తారని

## బిజినెస్

### సెన్సెక్స్ 548 పాయింట్లు డౌన్.. నిఫ్టీకి నష్టాలు!

**చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో ఒత్తిడి**

**ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో అమ్మకాల ప్రభావం**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 547.65 పాయింట్లు (0.76 శాతం) తగ్గి 71,924.68 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 157.10 పాయింట్లు (0.70 శాతం) క్షీణించి 22,363.35 వద్ద ముగిసింది. అంతర్జాతీయ పరిణామాలు, పెరుగుతున్న ముడిచమురు ధరలు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్లపై ఒత్తిడి పెంచాయి.

**అమ్మకాల ఒత్తిడి**

మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ రంగాల షేర్లలో అమ్మకాలు కనిపించాయి. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐటీ షేర్లు సూచీల పతనానికి దోహదపడ్డాయి. అపోలో హాస్పిటల్స్, ఐటీసీ, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. మరోవైపు కొన్ని మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా నిలదొక్కుకున్నాయి.

**మదుపరుల్లో అప్రమత్తత**

అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి, ముడిచమురు ధరల పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కంపెనీల త్రైమాసిక ఫలితాలు, ద్రవ్యోల్బణ గణాంకాలు, రూపాయి మారకం విలువ తదుపరి ట్రేడింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. స్వల్పకాలిక ఒడుదొడుకుల నేపథ్యంలో మదుపు నిర్ణయాలు తీసుకునే ముందు కంపెనీల ఆర్థిక పరిస్థితులను పరిశీలించడం అవసరం.

### రూ.5,132 కోట్లకు హెచ్‌సీఎల్ టెక్ లాభం!

**క్యూ2లో 21 శాతం వృద్ధి.. ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్ ప్రకటన**

**ఉద్యోగుల సంఖ్యలోనూ పెరుగుదల**

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.4,235 కోట్లుగా నమోదైన ఏకీకృత నికర లాభం ఈసారి రూ.5,132 కోట్లకు పెరిగింది. దీంతో వార్షిక ప్రాతిపదికన కంపెనీ లాభం 21 శాతం వృద్ధి సాధించింది. ఈ ఫలితాలతో ఐటీ రంగంలో కంపెనీ పనితీరుపై మదుపరుల దృష్టి నెలకొంది.

**షేర్‌హోల్డర్లకు డివిడెండ్**

కంపెనీ బోర్డు 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. కంపెనీ లాభాల్లో వాటాదారులకు కొంత భాగాన్ని పంపిణీ చేయడం ద్వారా పెట్టుబడిదారులకు ప్రతిఫలం అందించనుంది. అయితే డివిడెండ్ పొందడానికి అర్హత, రికార్డు తేదీ, చెల్లింపు తేదీ వంటి వివరాలను కంపెనీ అధికారిక ప్రకటనలో పరిశీలించాలి.

**ఉద్యోగుల సంఖ్యలో పెరుగుదల**

హెచ్‌సీఎల్ టెక్ ఉద్యోగుల సంఖ్య కూడా రెండో త్రైమాసికంలో పెరిగింది. త్రైమాసికంలో నికరంగా 6,450 మంది ఉద్యోగులు పెరగడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 2,30,339కు చేరింది. కొత్తగా చేరిన వారిలో 6,136 మంది ఫ్రెషర్లు ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను తయారు చేయడంపై సంస్థ దృష్టి సారిస్తోంది.

# రెండేళ్ల గరిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం!

## ఆగస్టులో 4.83 శాతం.. సెప్టెంబరులో 5.54 శాతం

## ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి పెరుగుదల

**న్యూఢిల్లీ:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో గణనీయంగా పెరిగింది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా లెక్కించిన ద్రవ్యోల్బణం ఆగస్టులో 4.83 శాతంగా ఉండగా, సెప్టెంబరులో 5.54 శాతానికి చేరింది. సోమవారం విడుదలైన కేంద్ర గణాంకాల ప్రకారం ఆహార పదార్థాల ధరల పెరుగుదల దీనికి ప్రధాన కారణంగా నిలిచింది.

**ఆహార ధరలే ప్రధాన కారణం**

ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.97 శాతంగా ఉండగా, సెప్టెంబరులో 7.74 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఉల్లిపాయల ధరల పెరుగుదల వినియోగదారులపై ప్రభావం చూపింది. వెల్లుల్లి, నిమ్మకాయలు వంటి కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ఫలితంగా కుటుంబాల నెలవారీ ఖర్చులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

**గ్రామీణ ప్రాంతాల్లో అధిక ప్రభావం**

గణాంకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 6.08 శాతానికి చేరగా, పట్టణ ప్రాంతాల్లో 4.88 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ధరల పెరుగుదల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల తక్కువ, మధ్యస్థ ఆదాయ వర్గాల కుటుంబాల బడ్జెట్ మరింత కుదించుకుపోయే ప్రమాదం ఉంది.

**ఆర్‌బీఐకి సవాల్**




ద్రవ్యోల్బణం పెరగడం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధానానికి సవాలుగా మారవచ్చు. ధరల పెరుగుదలను నియంత్రించడం ఒకవైపు, ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడం మరోవైపు కేంద్ర బ్యాంకుకు కీలకంగా ఉంటుంది. అయితే భవిష్యత్తులో వడ్డీ రేట్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

ఆహార ధరల పెరుగుదలపై నిఘా, సరఫరా వ్యవస్థ మెరుగుదల, నిత్యావసర వస్తువుల లభ్యత కీలకం కానున్నాయి. ధరల పెరుగుదల కొనసాగితే వినియోగదారుల కొనుగోలు శక్తిపై మరింత ప్రభావం పడవచ్చు.

## డాలర్‌పై రూపాయి దూకుడు.. ఆరు నెలల్లోనే అతిపెద్ద ర్యాలీ!

**ముంబై:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి సోమవారం గణనీయంగా బలపడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న చర్యల నేపథ్యంలో రూపాయి విలువ సుమారు ఒక శాతం పెరిగి డాలర్‌కు రూ.95.77 స్థాయికి చేరింది. అంతకుముందు ఇది రూ.96.73 వద్ద ఉండగా, ఒక్కరోజులోనే గణనీయమైన మార్పు నమోదైంది. గత ఆరు నెలల్లో రూపాయికి ఇదే అతిపెద్ద ఒక్కరోజు ర్యాలీగా వార్తా నివేదికలు పేర్కొన్నాయి.

**ఆర్‌బీఐ చర్యల ప్రభావం**

విదేశీ మారక మార్కెట్‌లో డాలర్ల డిమాండ్‌ను నియంత్రించేందుకు ఆర్‌బీఐ పలు చర్యలు చేపట్టింది. చమురు కంపెనీల డాలర్ల కొనుగోళ్లను స్పాట్ మార్కెట్ నుంచి ఇతర మార్గాలకు మళ్లించే చర్యలు, కొన్ని విదేశీ మారక రిస్క్ హెడ్జింగ్ నిబంధనలను కఠినతరం చేయడం ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ చర్యలతో డాలర్లపై తక్షణ డిమాండ్ తగ్గి రూపాయికి మద్దతు లభించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.




**దిగుమతిదారులకు ఊరట?**

భారత్ ముడిచమురు అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. రూపాయి బలపడితే ఇతర పరిస్థితులు మారకపోతే దిగుమతుల రూపాయి వ్యయంపై కొంత ఉపశమనం లభించవచ్చు. అయితే అంతర్జాతీయ చమురు ధరలు పెరిగితే ఆ ప్రయోజనం కొంత తగ్గే అవకాశం ఉంది. విదేశీ విద్య, ప్రయాణం, దిగుమతి ఆధారిత వ్యాపారాల ఖర్చులపై కూడా మారకం విలువ ప్రభావం చూపుతుంది.

**సవాళ్లు ఇంకా ఉన్నాయి**

రూపాయి ఒక్కరోజులో బలపడినప్పటికీ, దీర్ఘకాలికంగా దాని దిశ అంతర్జాతీయ చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, అమెరికా డాలర్ బలం, దేశీయ ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి తాజా పెరుగుదలను రూపాయి సమస్యలన్నీ పరిష్కారమైనట్లు భావించకూడదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ముగింపు: ఆర్‌బీఐ చర్యలతో రూపాయికి తాత్కాలికంగా ఊరట లభించింది. అయితే ఈ బలం కొనసాగుతుందా లేదా అన్నది రాబోయే రోజుల్లో విదేశీ మారక మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

# వాంఖడేలో దేశ్‌పాండే హ్యాట్రిక్ మ్యాజిక్

దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో సోమవారం పలు ఆసక్తికర పోరాటాలు జరిగాయి. ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే హ్యాట్రిక్‌తో చెలరేగగా, సౌరాష్ట్ర ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా సెంచరీతో మెరిశాడు. ఇతర మ్యాచ్‌లలో కూడా పలువురు ఆటగాళ్లు శతకాలతో సత్తా చాటారు.

**వాంఖడేలో దేశ్‌పాండే హ్యాట్రిక్ మ్యాజిక్**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా చండీగఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే అద్భుత ప్రదర్శన చేశాడు. తన హ్యాట్రిక్‌తో పాటు మొత్తం 5 వికెట్లు (5/17) పడగొట్టి చండీగఢ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. అతనికి మోహిత్ అవస్థి (3/9) తోడవడంతో చండీగఢ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 78 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 429 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో చండీగఢ్‌పై ఫాలో-ఆన్ విధించిన ముంబై, రెండో ఇన్నింగ్స్‌లోనూ దేశ్‌పాండే దెబ్బకు తొలి బంతికే ఒక వికెట్ కోల్పోయి కష్టాల్లో పడింది.

**శతకంతో మెరిసిన జడేజా**

రాజ్‌కోట్‌లో ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక సెంచరీ నమోదు చేశాడు. సోమవారం 72 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన జడేజా, మొత్తం 209 బంతుల్లో 7 ఫోర్లతో



102 పరుగులు చేసి ఔటయ్యాడు. అదే జట్టుకు చెందిన ప్రేరక్ మన్కడ్ కూడా 129 పరుగులతో రాణించడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 392 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఛత్తీస్‌గఢ్, రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది.

**ఇతర మ్యాచ్‌ల హైలైట్స్**

విజయవాడలో కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర సత్తా చాటింది. అరంగేట్ర ఆటగాడు ఎస్వీ రాహుల్ (100) సెంచరీతో అదరగొట్టగా, వికెట్ కీపర్ రేవంత్ రెడ్డి (97) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. వీరిద్దరి 202 పరుగుల భాగస్వామ్యంతో ఆంధ్ర 331/6 స్కోరుతో 57 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది.

పంజాబ్‌తో మ్యాచ్‌లో అస్సాం 373 పరుగులకు ఆలౌట్ కాగా, పంజాబ్ తరఫున సీనియర్ పేసర్ ఉమేష్ యాదవ్ 5 వికెట్లతో రాణించాడు. బెంగాల్ తరఫున సుదీప్ కుమార్ ఘరామి (122 నాటౌట్), అభిషేక్ పోరెల్ (114 నాటౌట్) శతకాలతో మెరిశారు. డిఫెండింగ్ ఛాంపియన్ జమ్మూ కాశ్మీర్‌ను మధ్యప్రదేశ్ 120 పరుగులకే కట్టడి చేయడంలో పేసర్ అవేష్ ఖాన్ 3 వికెట్లతో కీలక పాత్ర పోషించాడు.

### ఉప్పల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు - 408 కెమెరాలు, 8 షీ టీమ్స్?తో నిఘా




: భారత్- వెస్టిండీస్ మధ్య నాలుగో టీ20 అక్టోబర్ 14న (బుధవారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు హైదరాబాద్? ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. ఇందుకోసం టీమ్ఇండియా జట్టు తాజాగా హైదరాబాద్ చేరుకుంది. రాజధాని నగరంలో టీమ్ఇండియా ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్స్?కు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. మరి ఇప్పటిదాకా ఎన్ని టికెట్లు అమ్ముడయ్యాయి? అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం! ఉప్పల్ స్టేడియంలో సీటింగ్ కెపసిటీ గరిష్ఠంగా 55 వేలు. అంతమంది ఇక్కడ మ్యాచ్‌ను వీక్షించే అవకాశం ఉంది. అయితే బుధవారం జరగనున్న ఈ మ్యాచ్?కు సంబంధించి ఇప్పటి దాకా 25000 టికెట్లు అమ్ముడైనట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. ఇంకా టికెట్ సేల్ జరుగుతుండడంతో 40 వేల దాకా అభిమానులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ మ్యాచ్? కోసం పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు. ఇందుకోసం 2,200 మంది పోలీసులు విధుల్లో ఉండనున్నట్లు చెప్పారు. బ్లాక్ టికెట్ల సేల్?పైనా ప్రత్యేక నిఘా ఉంటుందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా నిఘా కోసం స్టేడియం చుట్టూ 4 వాచ్ టీమ్‌లు, 408 సీసీ కెమెరాలు, 2 డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. ఇక మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకోసం 8 షీ టీమ్స్ మఫ్టీలో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. వీళ్లంతా ప్రేక్షకుల భద్రత కోసం సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. దాదాపు 8 వేల వాహనాలు నిలిపి ఉంచేలా పార్కింగ్ కోసం స్థలం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇక బంజారాహిల్స్ హోటల్? నుంచి ప్లేయర్లు స్టేడియానికి రానున్నారు. కాగా, మ్యాచ్? కోసం అభిమానులను మధ్యాహ్నం 2 గంటల నుంచే స్టేడియంలోకి అనుమతిస్తామని సీపీ చెప్పారు. అయితే స్టేడియానికి వచ్చే అభిమానులు ఆర్టీసీ, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మ్యాచ్ నేపథ్యంలో స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పౌరులు నిబంధనలను పాటించాలని కోరారు. ఇక ఈ మ్యాచ్ కోసం ఇవాళ సాయంత్రమే భారత క్రికెట్ జట్టు హైదరాబాద్?కు చేరుకుంది. ఈ ప్రయాణంలో విమానంలో జరిగిన ఓ సరదా సన్నివేశాన్ని యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ షేర్ చేసుకున్నాడు. హైదరాబాద్?కు వస్తుండడంతో ఇక్కడి ప్రేక్షకుల కోసం తెలుగులో మాట్లాడుతూ ఓ సెల్ఫీ వీడియో రికార్డ్ చేశాడు. 'హలో! హైదరాబాద్, ఎలా ఉన్నారు?' అని ఇషాన్ సరదాగా అన్నాడు. ఈ వీడియోలో అతడి పక్కన తెలుగు క్రికెటర్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నారు. కాగా, ఐపీఎల్?లో ఇషాన్ మన సన్?రైజర్స్? హైదరాబాద్? జట్టుకే ఆడుతున్నాడు. అందుకే అతడు ఉప్పల్ స్టేడియాన్ని హోమ్ గ్రౌండ్?లాగా భావిస్తాడు.

## స్పోర్ట్స్

### పంత్‌కు గాయం.. టీమిండియాలో మార్పు




న్యూజిలాండ్-ఏతో జరగనున్న మూడు మ్యాచ్‌ల అనధికారిక సిరీస్‌కు ముందు భారత-ఏ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ గాయం కారణంగా తొలి రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతడి స్థానంలో యువ వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుషాగ్రా జట్టులోకి వచ్చాడు. ఇటీవల జరిగిన ఇరానీ కప్ మ్యాచ్‌లో పంత్‌కు గాయమైంది. టెస్టు సిరీస్‌కు సన్నాహకంగా భావిస్తున్న ఈ సిరీస్‌కు పంత్ ఎంపిక కూడా ఫిట్‌నెస్ అనుమతులకు లోబడే జరిగింది. పంత్ మూడో మ్యాచ్‌లో ఆడటంపై మరో ?ప్రకటన త్వరలో? వెలువడుతుంది. కాగా, న్యూజిలాండ్‌లో టీమిండియా పర్యటనకు ముందు భారత్-ఏ, న్యూజిలాండ్-ఏ జట్ల మధ్య అనధికారిక టెస్ట్ సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 24న, రెండో మ్యాచ్ అక్టోబర్ 31న, మూడో మ్యాచ్ నవంబర్ 7న మొదలవుతాయి.

ఈ సిరీస్ కోసం భారత-ఏ జట్టును కొద్ది రోజుల కిందటే ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా ధ్రువ్ జురెల్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో పంత్, జురెల్‌తో పాటు భారత టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా అవకాశం దక్కింది.

**అప్‌డేటెడ్ భారత్-ఏ జట్టు**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ స్మరణ్, ధ్రువ్ జురెల్ (కెప్టెన్, వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, ఔకిబ్ నబీ, ఆకాశ్ దీప్, అన్షుల్ కాంబోజ్, మానవ్ సుతార్, ముఖేశ్ చౌదరి, సాయి సుదర్శన్, యశ్ రాథోడ్, ముఖేశ్ కుమార్, కుమార్ కుషాగ్రా (తొలి రెండు మ్యాచ్‌లకు) ఇదిలా ఉంటే, భారత్, న్యూజిలాండ్-ఏ జట్ల మధ్య సిరీస్ ముగిశాక భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ నవంబర్ 19న మొదలుకానుండగా.. రెండో టెస్ట్ నవంబర్ 27న ప్రారంభం కానుంది. టెస్ట్ సిరీస్‌కు ముందు భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య 5 టీ20లు, 5 వన్డేల భారీ సిరీస్‌లు జరుగనున్నాయి.

**సూపర్ ఫామ్‌లో కుషాగ్రా**

21 ఏళ్ల కుషాగ్రా ప్రస్తుతం రెడ్‌బాల్ క్రికెట్‌లో మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన చివరి మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో రెండుసార్లు శతకాలు సాధించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌తో పాటు పుదుచ్చేరిలో ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరిగిన మ్యాచ్‌లోనూ సెంచరీ నమోదు చేశాడు.



# డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట.. ఎందుకో తెలుసా.. ?

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.



# 'మండాడి' తర్వాత సుహాస్ కొత్త సినిమా ఇదే

మండాడితో మంచి విజయాన్ని అందుకున్న సుహాస్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సుహాస్ ప్రధాన పాత్రలో, రాజేంద్ర బాల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. సంజనా కృష్ణమూర్తి కథానాయిక. కార్తికేయన్ సంతానం, వార్తికా జైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని 'హైడ్ అండ్ సిల్క్'గా ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు సోషల్ మీడియాలో టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. సుహాస్-సంజన ప్రేమ చిగురించిందని తెలుపుతూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో సుహాస్ సరసన సంజన కృష్ణమూర్తి హీరోయిన్‌గా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, నందు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజేంద్ర బాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో త్వరలోనే విడుదల కానుంది.

# ట్వీట్‌తో క్లారిటీ

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'రాకా' చేస్తున్నాడు. దీని తర్వాత లెక్క ప్రకారం లోకేశ్ కనగరాజ్‌తో కలిసి మూవీ చేయాలి. చాన్నాళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేశారు. అప్పటినుంచి టీమ్ సైలెంట్ అయిపోయేసరికి మూవీ ఆగిపోయిందని పుకార్లు షికారు చేశాయి. గత కొన్నిరోజుల నుంచి ఈ వార్తలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా ఇది నిజమేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఒక్క ఫొటోతో లోకేశ్ క్లారిటీ ఇచ్చేశాడు. 'ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ త్వరలోనే' అని ట్వీట్ చేసిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్.. బన్నీతో కలిసి మాట్లాడుతున్న లేటెస్ట్ ఫొటోని పోస్ట్ చేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై వార్తలన్నీ రూమర్స్ అని తేలిపోయాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇతర వివరాలు ఏంటనేది టీమ్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది.



# సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా.. క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్జయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.





# మైత్రీ ఇన్ లవ్.. హీరోయిన్‌గా సడన్ సర్‌ప్రైజ్

ఒకప్పుడు హీరోగా ఎన్నో సినిమాలు చేసి ప్రస్తుతం సహాయ నటుడు, విలన్ పాత్రలు చేస్తున్న శ్రీకాంత్.. తన వారసుల్ని ఒక్కొక్కరిగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నాడు. ఇప్పటికే కొడుకు రోషన్.. హీరోగా మూడు మూవీస్ చేశాడు. 'ఏమో ఏమో ఇది' అని ఓ చిత్రం చేస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ కూతురు మేధ కూడా హీరోయిన్ అయిపోయింది. ఈ మేరకు ప్రకటన చేశారు.మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ తీస్తున్న ఓ ప్రేమకథా సినిమాతో మేధా.. హీరోయిన్‌గా పరిచయమవుతోంది. జై జాస్తి అనే కుర్రాడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇతడు గతంలో 'రాజమండ్రి రోజ్ మిల్క్' అనే మూవీ చేశాడు గానీ అది రిలీజ్ కాలేదు. ఇప్పుడు వీళ్లిద్దరూ రొమాంటిక్‌గా ఉన్న ఓ పోస్టర్ రిలీజ్ చేసి త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. '30 వెడ్స్ 21' అనే యూట్యూబ్ సిరీస్ తీసిన పృథ్వీ వానం ఈ సినిమాకు దర్శకుడు కాగా 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ తీసిన దర్శకుడు మహేశ్ బాబు.. ఈ చిత్రానికి స్టోరీ అందించాడు. శ్రీకాంత్ ఫ్యామిలీలో శ్రీకాంత్ హీరో కాగా ఇతడి భార్య ఊహ కూడా గతంలో హీరోయిన్‌గా చేసింది. ఇప్పుడు వారసుల్ని కూడా ఈ జంట.. ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967